అద్దాల పెట్టెలు
(WINDOW GLASS)
అరకు వ్యాపారస్థులకు,
చవుక ధరలకు చిక్కును.
శ్రీ సాయి గ్లాసు కంపెని,
1/36, అణ్ణావీధి వీధి,
మద్రాసు

ఆంధ్రపత్రిక.

316529

విజయ సింధూరము
ప్లీహజ్వరము
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
వెలమాత్రలు. 8-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
బాపట్లపేరు:-ఏలూరు

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 FRIDAY 1st November 1946 No, 179 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

దక్షిణాఫ్రికా భారతీయసమస్య: ఐక్యజాతి సమితి

లీగ్‌మంత్రివర్గసానే త్వరలో సర్వపక్ష ప్రభుత్వస్థాపన

మహాత్మునిరాకఫలితంగా రాజకీయవర్గాలవిశ్వాసం

బర్లోస్‌తో కాంగ్రెస్, హిందూ మహాసభ నాయకుల సంప్రతింపులు

కలకత్తా, అక్టోబరు 30: బెంగాలులో ముస్లిలీగు మంత్రివర్గం పోయి, త్వరలోనే సర్వపక్ష ప్రభుత్వం ఏర్పడు తుందా? ఇక్కడ వున్న వర్గాలవారు ఈ ప్రశ్నను గురించి కొన్ని రోజులనుంచీ బహుతరుదుగా చర్చిస్తున్నారని రూఢిగా తెలుస్తున్నది. మహాత్ముని రాకతో ఈ ప్రశ్నకు కొంత కొత్తబలం సైతం సమకూరింది.

బెంగాల్‌వంటి పెద్దరాష్ట్రంలో ఏకపక్ష ప్రభుత్వం ప్రజాపక్షాలను సామర్థ్యంతో పరిష్కరించ లేదనే అభిప్రాయాన్ని అధికార, అనధికార ప్రజావర్గాలవారు ఐక్యకంఠంతో ఉద్ఘాటిస్తున్నారు. ముఖ్యంగా గత రెండు నెలల్లో సంభవించినదారుణదురంతాలనుబట్టిచూస్తే, బెంగాలులో ముస్లింలీగు మంత్రివర్గం పరిపాలనా బాధ్యతలను సక్రమంగా, ప్రజాక్షేమాను గుణంగా నిర్వహించలేదనే విషయం స్పష్టపడింది.

నైస్రాయి మొన్న అక్టోబరు 28వ తేదీన జరిగిన రేడియో ఉపన్యాసంలో దేశంలో చెలరేగుతున్న మతవైమనస్యాల ప్రస్తావన తెచ్చిన తర్వాత బెంగాలు గవర్నర్ సర్ ఫ్రెడరిక్ బర్లోస్ రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను, హిందూ మహా

(2వ పేజీ చూడుడు)

నెహ్రూ అస్వస్థత

న్యూఢిల్లీ, అక్టోబరు 31: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కొంచెం అస్వస్థతగా ఉన్నారు. ఆ కారణంగా వారు అసెంబ్లీ సమావేశానికి హాజరుకాలేదు. డాక్టర్ సుశాంత సేన్, డాక్టర్ అటాల్ నెహ్రూను పరీక్షచేశారు. గ్లోబ్

డాక్టర్ పట్టము

కలకత్తా, అక్టోబరు 30: నవంబరు 28 తేదీన జరుగు వార్షిక పట్టప్రదాన సభలో పాట్నా విశ్వవిద్యాలయమువారు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారికి డాక్టర్ ఆఫ్ లా పట్ట మొసంగెదరు. పట్టప్రదానోపన్యాసము నొసంగవలసినదిగా పాట్నా విశ్వవిద్యాలయాధ్యక్షుడు (ఈయన రాష్ట్ర గవర్నరు గూడను) సర్ హుక్టా డాగ్లస్ కలకత్తా విశ్వ విద్యాలయోపాధ్యక్షులను శ్రీ పి. ఎన్. బెనర్జీగారి నాహ్వానించిరి. బెనర్జీగారు ఆహ్వాన మంగీకరించిరి.

ఐక్యజాతుల సమితిలో విజయలక్ష్మి పండిట్ ప్రసంగం: సోవియట్ పత్రిక ప్రశంస

మాస్కో పత్రిక 'ప్రావ్దా' ప్రశంస

లండన్, అక్టోబరు 30: విశ్వజనీయుల ఎసెంబ్లీ సభలో భారతరాయబార నాయకురాలగు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పతిగావించిన ఉపన్యాసమును నేడు మాస్కో పత్రిక 'ప్రావ్దా' ప్రశంసించెనని మాస్కో రేడియో తెలిపెను. "సామ్రాజ్యతత్వమును చించిచెండాడుదు, పీడితప్రపంచ ప్రజానీకమునకు వెంటనే స్వాతంత్ర్యము సంధింపవలెనని కోరుచు భారత రాయబారవర్గ నాయకురాలు గావించిన ఉపన్యాసమును ఆశయనిరపేక్షితమగు అనేక యితర ప్రతినిధుల ప్రకటనలకును హస్తిమశకాంతరభేద ముండెను" అని 'ప్రావ్దా' విశేషించి వ్రాసినట్లు మాస్కో రేడియో చెప్పెను.

జమీందార్లకు కౌలుదార్లకు కొట్లాట

19 మందికి గాయములు

లక్నో, అక్టోబరు 30: నిన్న యూనైటెడ్ జిల్లా మాకూరు గ్రామములో జమీందార్లకును కవులుదార్లకును జరిగిన కొట్లాటలో దాదాపు 19 మంది, వీరిలో 5 గురు తీవ్రముగా గాయపడిరని రాష్ట్రీయ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయమునకు వార్తవచ్చినది. బంజరుభూమి, మేతబీళ్ల ఆక్రమణ విషయమై రేగ్గడిన తగాదావల్ల ఈకొట్లాట జరిగెనని తెలియుచున్నది. 7 గురు కిసాను వర్కర్లు కస్టడీలోనికి తీసికొనబడిరి. ఆ. ప్రె.

గర్భినాల్
స్త్రీలసంబంధమైన వ్యాధులన్నిటికి
వటువైన ఈ టానిక్కు స్త్రీలకు కలుగు
అన్నిరకముల గర్భాశయవ్యాధులకును,
తదితరమగు కఠిన వ్యాధులకును రామ
బాణమువలె పనిచేయును.
మీ కెమిస్టు నడగండి.
విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA
GHARBINOL
AN IDEAL UTERINE TONIC
THE VIJAYA PHARMACY, TRICHUR

సభ్యుల రాజీరాయబారాలు

రౌండ్ టేబుల్ సభ ద్వారా చర్చలకు భారతీయుల విముఖత

ఫ్లషింగ్ (న్యూయార్క్), అక్టోబరు 30: "మాలపల్లి" చట్టం విషయంలో దక్షిణాఫ్రికా భారతదేశాలమధ్య ఏర్పడిన విషమ సమస్యను రాజీరాయబారాల ద్వారా పరిష్కరించడానికి ఐక్య రాజ్య సమితిలో ప్రయత్నం జరుగుతున్నట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

రౌండ్ టేబిల్ సమావేశంలో ఈసమస్యనుగురించి పరస్పరంగా చర్చించుకోడానికి భారతీయ ప్రతినిధులు, దక్షిణాఫ్రికా ప్రతినిధులు ఇష్టపడతారేమోనని కొంతమంది సభ్యులు ప్రస్తావించి చూశారు.

'మాలపల్లి' చట్టం దక్షిణాఫ్రికా 'స్టాచ్యూట్ బుక్'లో వున్నంతకాలం ఇట్టి సంప్రతింపులకు తాము అంగీకరించజాలమని భారతీయ ప్రతినిధులు సమాధానం చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికాలోని వివిధభారతీయవర్గాల తరఫున ముగ్గురు ప్రతినిధులుగల రాయబార వర్గంఒకటి ఈవారాంతానికి న్యూయార్కు నగరానికి రాబోతున్నట్లు తెలుస్తున్నది.

బెంగాల్ గవర్నర్‌తో దాదాపు 2 గంటల సేపు గాంధీజీ సంభాషణ

ప్రధాని సురవర్దీతో మరొకసారి సంప్రతింపు

నవఖాళీకి శుక్రవారం నాడు మహాత్ముని ప్రయాణం

కలకత్తా, అక్టోబరు 30: బెంగాల్ గవర్నర్ సర్ ఫ్రెడరిక్ బరోస్‌ను గాంధీజీ ఈ అపరాహ్ణం కలుసుకొని రెండుగంటలకు పైగా సంప్రతించాడు. మహాత్ముడు తన కార్యదర్శి ప్యారీలాల్‌ను వెంట బెట్టుకొని ప్రభుత్వభవనానికి వెళ్లాడు. గవర్నరుతో సంభాషణ ముగించి, ప్రభుత్వభవనంనుంచి వీరు బయలుదేరేసరికి సాయంత్రం 5 గంటలు దాటింది.



నవఖాళీకి ప్రయాణం

ఈ సాయంత్రం (30-వ తేదీ) ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ తాను శుక్రవారం నాడు (నవంబరు 1-వ తేదిన) నవఖాళీకి ప్రయాణమవుతున్నట్లు తెలియజేశాడు. బెంగాలుప్రధానితో తిరిగి రెండవసారి సంప్రతించవలసివచ్చినందున ప్రార్థనసమావేశాన్ని త్వరలోనే ముగించివేయవలసి వచ్చింది. సాయంత్రం 7 గంటలకు ఇంకా కొన్నినిమిషాలున్నదనగా ప్రధాని, జె. సి. గుప్త (ఎం.ఎల్.ఏ.) గారలు కారులో సోదేపూర్ ఆశ్రమానికి వచ్చారు. ప్రధాని, గాంధీజీ ఇద్దరూ వెంటనే సంభాషణ ప్రారంభించారు.

గవర్నరుతో సంప్రతించి మహాత్ముడు ఆశ్రమానికి తిరిగి వచ్చేసరికి సాయంత్రం 6 గంటలైంది.

సర్ ఫ్రెడరిక్ బరోస్‌తోనూ, గాంధీజీ సంప్రతించబోయినప్పుడు ప్రభుత్వభవనపు ద్వారాలవద్ద చాలామంది ప్రజలు చేరినట్లు అమెరికన్ ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

థియేటర్ రోడ్డులోని ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనతోకూడా గాంధీజీ కొంత సేపు సంప్రతించాడు.

తూర్పు బెంగాలు పరిస్థితినిగురించే

(2వ పేజీ చూడుడు)

నవఖాళీ కాందిశీకుల కడగండ్లు

మాన్పురిటు, అక్టోబరు 29: నవఖాళీ తిప్పేరిదల్లాలనుంచి ఇక్కడికి 500 మంది కాందిశీకులు వచ్చినారు. వారిలో కొంత మందివారివార్కీబంధువులఇండ్లలోనూ మరి కొంతమంది అర్తరక్షక కేంద్రములలోనూ వున్నారు. ఆ కాందిశీకులు వారి వారికి జరిగిన ఘోరకృత్యాలను వెల్లడించినారు

ఒక ముసలివాడు తన నూతన భార్యను పిల్లలనూ బలవంతముగా ఇస్లాము మతములో కలుపుకొన్నట్లు చెప్పినాడు. ఆడవాండ్రు పిల్లలు తప్పించుకొని రాలేకపోయినారు. కాని ఆముసలివాడు ఎట్లాగో ఆడుండగులనుగ్గిరనుంచి తప్పించుకొని పారిపోయి నీల్టుట్ గ్రామము చేరినాడు. దుండగులు ఆ ముసలివాడి ఇల్లు దోచివేసి నిప్పుముట్టించి బూడిదపాలు చేసివేసినారు. తన పిల్లలు ఆడవాండ్లు కూడా తనమాదిరిగానే తప్పించుకొనిపోయి ఉంటారని ఆ ముసలివాడి నమ్మకము. అందుకోసము అనేక ఆర్తరక్షక కేంద్రాలు వెతుకుతున్నాడు. ఆ కుటుంబంవారు ఏడుమంది. ఇంతవరకున్నూ వారెవరున్నూ ఆ ముసలివాడికి కనిపించలేదు.

కాందిశీకులలో అనేకమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారు. కొంతమంది బాలింతలు ఒక చూలాలు రైలుబండిలో వస్తూ ప్రసవించింది. ఒక అరవైయేండ్ల ముసలివాడు రైలుబండిలో వచ్చి పోయినాడు. వాండ్లు రైలుదిగేసరికి ఇంకొక చూలాలు అక్కడనే నీళ్లాడింది.

ఆర్తరక్షక కేంద్రసంఘమువారుచాలా సాయము చేసినట్లు కాందిశీకులు చెప్పినారు. అనేక స్టేషన్లలో రైల్వే అధికారులు కాందిశీకులను ఆదరించినట్లున్నూ చెప్పినారు.

బర్మాలో భారతప్రభుత్వ ప్రతినిధి

డా॥ ఎమ్. ఏ. రాఫ్‌గారి నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: భారతప్రభుత్వమువారు డా॥ ఎం. ఏ రాఫ్ (బారిస్టర్) గారిని బర్మాలో తమ ప్రతినిధిగా నియమించారు. రాఫ్‌గారు త్వరలోనే పదవీ స్వీకారం చేస్తారనీ, కొద్దిరోజుల్లో బర్మా బయలుదేరి వెళ్తారనీ అనుకుంటున్నారు.

ప్రస్తుతం డా॥ ఎమ్ ఏ. రాఫ్‌గారు అలహాబాదు ఇన్‌కంటాక్స్ ఎపెలేట్ ట్రిబ్యూనల్‌లో సభ్యులుగా ఉన్నారు.

రాఫ్‌గారు రంగూన్లో కొంతకాలం పాటు ప్లీడరీచేసి చెప్పుకు ప్రతిష్ఠలు ఆర్జించుకున్నారు. 1938 లో బర్మాలో భారతీయులపు ప్రతికూలంగా జరిగిన దౌర్జన్యాలను విచారించడానికి బర్మా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణసంఘంలో రాఫ్‌గారు కూడా సభ్యులుగా నియమింపబడ్డారు. రాఫ్‌గారు 1942 లో భారతదేశానికి తిరిగి వచ్చినప్పటినుంచీ బర్మా నుండి కాందిశీకులై వచ్చిన భారతీయుల యోగక్షేమములను కనిపెడుతూ వారికి శాయశక్తులా తోడ్పడ్డారు.

భారతదేశంలో బర్మాప్రతినిధి

రంగూన్, అక్టోబరు 30: ప్రస్తుతం రంగూన్ కోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న యం. మియిన్ థెయిన్ (బారిస్టర్) గారిని బర్మా ప్రభుత్వం భారతదేశంలో తన ప్రతినిధిగా నియమిస్తుందని బర్మా దినపత్రిక న్యూ లైట్ నేడు ప్రకటించింది. ఈ వార్త యథార్థమే అయితే భారతదేశానికి బర్మా ప్రతినిధిగా బర్మీయుడు నియమింపబడడం ఇదే మొదటి పర్యాయం అవుతుంది.

భారతదేశంలో బర్మా ప్రభుత్వం ఒక వాణిజ్య కమీషనర్నుకూడా నియమిస్తుందని 'బర్మన్' అనే ఒక ఇంగ్లీషు దినపత్రిక వ్రాసింది.

'కాంగ్రెస్ బలగాన్ని సమీకరించాలి'

వైస్రాయికి బీహార్ ప్రధాని సూచన?

పాట్నా, అక్టోబరు 31: తూర్పు బెంగాలులో చెలరేగుతున్న ఘోరకృత్యాల ఫలితంగా బీహారు రాష్ట్రంలో విషమపరిస్థితి ఏర్పడిందనీ, తూర్పు బెంగాలు పరిస్థితి శాంతించకపోయినట్లయితే, బీహారు పరిస్థితి మితిమీరవచ్చుననీ బీహారు ప్రధాని నైస్రాయికి ఒకలేఖ వ్రాయబోతున్నట్లు 'స్పిచ్‌లైట్' పత్రిక ప్రకటిస్తున్నది.

నవఖాళీ, చాందుపూర్ కిరాతక కృత్యాలవల్ల తమ రాష్ట్రంలో ఏర్పడిన విషమస్థితిని అదుపులో వుంచవలెనంటే, రాష్ట్రకాంగ్రెస్ బలగాన్ని పూర్తిగా సమీకరించుకోవలసి వుంటుందని ప్రధాని నైస్రాయికి తెలుపబోతున్నారు యు. ప్రె.

పాట్నా మసీదులో కత్తులు, కటార్లు

పాట్నా, అక్టోబరు 30: పాట్నా సిటీ రైల్వేస్టేషను సమీపంలోని ఒక మసీదును పోలీసులు సోదాచేయగా పోలెడన్ని కత్తులు, కటారాలు, బల్లెములు, గరిసెలు, కర్రలు దొరికినవి. కొన్ని నివాస భవనాలలో సైతం ఇవేమాదిరి ఆయుధాలు దొరికినవి. 8 మందిని అధికారులు అరెస్టు చేశారు.

అరిఖోలా రైల్వే స్టేషను పైముట్టడి

ఢాక్కా, అక్టోబరు 30: మొన్న సోమవారంనాడు అర్ధరాత్రి ఢాక్కా బారాబజారు రైలుమార్గంలోని అరిఖోలా రైల్వే స్టేషనుపై ఒక అల్లరిమూక పెద్దపెట్టున వట్టడి జరిపింది. రైల్వే ఆస్తులను దుండగీళ్లు కొల్లగొట్టారు. రైల్వే ఉద్యోగుల నివాసాలను భస్మం చేశారు. ఉద్యోగులు స్టేషనునుంచి బ్రతుకుజీవుడా అని పారిపోయినారు. స్టేషనుమాస్టర్ సమీపంలోని చరిచేలో రాత్రి అంతా దాక్కున్నాడు. యు. ప్రె.

జిన్నా: వైస్రాయి

న్యూఢిల్లీ, అక్టోబరు 30: ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నా ఈ మధ్యాహ్నం వైస్రాయిని కలుసుకొని సంప్రతించారు.

భారతదేశానికి ఆస్ట్రేలియా గోధుమలు; సంచులులేక ఎగుమతులకు అంతరాయం ఏర్పడింది

లండను, అక్టోబరు 31: భారతదేశములోని ఆహారకొరతను తగ్గించడానికి నీలైనంత ఎక్కువగా గోధుమలను, గోధుమపిండిని ఎగుమతి చేయడానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం తీవ్రకృషి చేస్తూవున్నది. కాని గోనెసంచుల తక్కువైపోయినందుకల్ల ఆస్ట్రేలియా అనుకున్నంతగా చేయలేకపోతున్నది.

దక్షిణ ఆస్ట్రేలియాలోనూ, విక్టోరియాలోనూ పంట చాలా బాగా ఉంది. భారతదేశానికి ముఖ్యంగా ఈ రాష్ట్రాలనుంచే ఎగుమతి కావలసి వున్నది. దక్షిణ ఆస్ట్రేలియాలో గోధుమలు, బార్లీకూడా పుష్కలంగా ఉంది. కాని ధాన్యాన్ని నిలవచేయడానికానీ, ఎగుమతి చేయడానికానీ పొదుపుచర్యలు లేకుండా ఉన్నాయి. దక్షిణ ఆస్ట్రేలియాకు మాత్రం దాదాపు 65 వేల టన్నుల గోనెలు కావాల్సివుంది. ఈసంచులు సకాలంలో రాకపోతే పంటకూడా కొంత దెబ్బతిని పోతుంది. గోనెలు చూచుకొనిగాని మామూలు మొదలు పెట్టడానికి వీలు లేదు. భారతదేశం ఈ సంచులను సప్లయి చేయగలగుతుందని ఆస్ట్రేలియా ప్రభుత్వాధికారులు ఆశిస్తున్నారు. ఇదివరకటిలోలాగా భారతదేశం ఆస్ట్రేలియాకు గోనెలను సప్లయిచేయలేదు. ఈ సంవత్సరం జనవరినుంచి ఇప్పటివరకూ, 53,861 టన్నులు ఆస్ట్రేలియాకు చేరినవి. త్వరలోనే 37,000 టన్నుల ఎగుమతి కావలసిన అనుకుంటున్నారు. అలాగ అయినా ఆస్ట్రేలియాకు ఇంకా 58,000 టన్నుల కావాల్సివుంది.

టర్కిష్ రిపబ్లిక్ 23వ వార్షికోత్సవములు

అంకారా, అక్టోబరు 29: నేడు, టర్కిష్ రిపబ్లిక్ 23వ వార్షికోత్సవముల సందర్భమున, రాజధానిలో, కాన్సులేట్ సమ్మేళనము టర్కిష్ కోటలు పైనమర్చబడిన నవీన శిలాస్మారకాలు నెవులు తొలుగునటువంటి నవీన వాయిద్యానికి సూచకముగా గుండ్లు వేయబడినవి. అంకారాలో జరిగిన పైకి ప్రదర్శనములో నవీనయుద్ధాలకు సంబంధించిన కొన్ని వస్తువులు కనబడెను.

కొండరు

రియల్ ఫోర్సుడు సిమెంట్

కాంక్రీట్ పనికి 3/8" నుండి 3/4" వరకు శుభ్రమైన గట్టి గ్రేడెడ్ నల్లరాయి వారానికి సుమారు 2500 ఘనపుటడుగులు, అగ్రహారములోని ఇంజనీరింగు వర్క్షాప్సు వద్ది జలిపకీ చేయుటకుగాని, అగ్రహారమునకు నార్తు వెస్టు లేదా సౌత్ వెస్టు 2 మైలులో 40 మైళ్ల లోపు దూరమున నున్న ఏ స్టేషనుకు గాని ఎఫ్. ఓ. ఆర్. గా పంపియిచేయుటకు గాని మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే చీఫ్ ఇంజనీరుగారిచే, 1946 సం॥ నవంబరు 12-వ తేదీ మంగళవారమును మధ్యాహ్నము 12 గంటలవరకు, సీలుచేయబడిన టెండర్లు తీసికొనబడును.

పెట్టు 1-కి రు 10 లు చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి రు 500 చొ॥ ముందుగా ధరావత్తు సైకము చెల్లించవలెను.

Typhoon Table Fans.

మహాశయులారా!

సైంటిఫిక్ అండ్ ఎలక్ట్రికల్ అప్లయిన్సు కంపెని, బొంబాయివారి టైఫూన్ టేబుల్ ఫ్యాన్సులకున్నూ, పెడస్టల్ ఫ్యాన్సులకున్నూ ఆంధ్రదేశమున కంతటికి సోలు ఏజంట్లమైన మేము గుంటూరు జిల్లాకు ఏ. వి. ఆర్. చౌదరిగారిని ఏజంటుగా యేర్పాటు చేసుకున్నాము. యింకను వివిధ దేశములు అనేక కంపెనీల ఎలక్ట్రికల్ సామానులు మా కార్యాలయముద్వారా తెనాలి మారీసుపేటలో ఆంధ్ర బ్యాంకు బాకుకు కాపురమున్న మా గుంటూరు జిల్లా ఏజంటుగారివద్ద దొరకును. ఇట్లు,

బెజవాడ. 19-10-46 } కె.వి.ఆర్. అండ్ సన్సు, పార్కు రోడ్డు, బెజవాడ.

మదరాసునుండి

విమాన ప్రయాణము

చార్జీ

హైదరాబాదు

(2 గంటల 20 నిమిషములు) రూ 65/-

నాగపూర్

(4 గంటల 30 నిమిషములు) రూ 130/-

భోపాల్

(6 గంటల 20 నిమిషములు) రూ 160/-

గ్వాలియర్

(8 గంటల 5 నిమిషములు) రూ 190/-

ఢిల్లీ

(9 గంటల 40 నిమిషములు) రూ 230/-

ఇతర వివరములకు యీ క్రింది వారికి వ్రాయుడు:

డక్కన్ ఎయిర్వేస్

సెంట్ థామస్ మౌంట్ ఏరోడ్రోమ్.

ఫోన్ - 83955.

మీసంబోకము - మదరాసు.

ట్రావెల్సు లిమిటెడ్,

సెలవులు కూడ కలుపుకొని అన్ని రోజులలోను తెరచియుండును.

9, మౌంట్ రోడ్డు - మదరాసు.

ఫోన్ - 8575.

ఈదేశం మనది కాబోతోంది

మనబట్టా, మనతిండీ మనమే తయారు చేసుకొనే అవకాశపెట్టిరో మన ఆరోగ్యం కూడా మన మందులతోనే బలపడుచుకొనుటయు నట్టిదే.

ప్రబల మూలికాసారము



విదేశపు మందులేమీ కలియనిది, పిన్నలకేగాక పెద్దలు కూడాను, వివరాలన్నీ మలగులోగలవు. మిడుటి మోతాదుకే గుణము కనిపించి విదేశపస్తు వ్యామోహమును నివారించునల దిదియే.

సీసా 1 కి రు 1-8-0

సోలా 1 డ్రాక్సు సీసా 0-5-0

అన్ని అంగళ్లలోనూ దొరకును.

సోల్ ఏజంట్లు:

ఏ. యస్. నారాయణ సన్సు,

గ్రాండ్ ఆఫీసు, కాకినాడ.

ఏ. రాజగోపాలన్,

[illegible] మద్రాసు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ కార్తిక శు। సప్తమి
1946 సం॥ నవం 1 శుక్రవారం

శు॥ సప్తమి రా 9-16 ఉ పా రా 10-13 వర్జ్యం రా 2-34 ల 4-18 శు.

శు॥ అష్టమి నవం 2 శనివారం

శు॥ అష్టమి రా 10-51 శ్ర రా 12-17 వర్జ్యం తె 4-29 ల.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ కార్తిక శు॥ సప్తమి
శుక్రవారము

పట్టాభిగారి హెచ్చరిక

"భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యను కూడా ఇప్పుడే తెచ్చి పెట్టుకున్నట్లయితే, భారత రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపములో 'అనవసరమైన' ఆలస్యం జరగడానికి వీలున్నదనీ, అందుచేత ఈ భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యను రెండు సంవత్సరముల అనంతరము పరిష్కరింపపూనుకొనుట శ్రేయస్కరమ" ని సర్దార్ వల్లభాయి పటేల్ గారు ఒక ప్రముఖాంధ్రనాయకునికి చెప్పియుండిరి. సర్దార్ పటేల్ గారి సలహాను ఆంధ్రు లెంతవరకు గౌరవింతురో, ఆంధ్ర నాయకు లెంతవరకు హర్షింతురో చూడవలసియున్నది.

డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు "పటేల్ గారు ఏమన్నప్పటికిని, మనము మాత్రము ఈసమయములో సర్వశక్తులను రాష్ట్ర సంపాదనార్థము వినియోగింపకతప్పదు" అని మొన్నను ఏలూరులో జరిగిన ఒక బహిరంగసభలో ఉపన్యసించుచు తెలిపిరి. పట్టాభిగారి హెచ్చరిక సమయోచితమైనది. ద్రమత్తులై యున్న ఆంధ్రుల కార్యోన్ముఖుల చేయుటకీ హెచ్చరిక ఉపయోగపడగలదని ఆశించుచున్నాము.

గత నెల 8వ తేదీ పత్రికలో ప్రకటించిన సర్ బి. యన్. రావుగారి నివేదికను, ఆతరువాత 20 వ తేదీ పత్రికలో ప్రకటించిన సర్దార్ వల్లభాయి పటేల్ గారి యభిప్రాయమును గమనించిన భారతదేశము స్వతంత్రముగానున్న ఈ సమయమున కూడ ఆంధ్రరాష్ట్ర నిర్మాణము అడుగున పడిపోవునను సందేహములు కలుగుచున్నవి. వీటికి తగినట్టుగనె ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు "ఆంధ్రరాష్ట్రము నకై ఒత్తిడిచేసి నాయకులపనిని మనము మరింత కష్టము చేయకూడదు" అని హెచ్చరించుచు లోగడ "ఆంధ్ర రాష్ట్ర సమస్య యావద్భారత సమస్య పరిష్కారమగు వరకు ఆగియుండవలెను." అని చేసినప్రకటనమును తిరిగి ఉద్ఘాటించిరి. ఇట్టి వాదనను చేయు ప్రముఖులు గత పదహేను సంవత్సరముల భారతదేశ చరిత్రను విస్మరించినట్లు కన్పించుచున్నది. సరిహద్దురాష్ట్రమును నిర్మించునప్పుడు గాని, ఒరిస్సా రాష్ట్రమును ఏర్పాటు చేయునప్పుడు గాని, బొంబాయినుండి సింధును వేరుచేయునప్పుడు గాని యావద్భారత సమస్యలు లేవా? 1935 వ సంవత్సరపు ఇండియా ప్రభుత్వచట్టము ఏర్పడినప్పుడే సింధు, ఒరిస్సాలు ప్రత్యేకరాష్ట్రములు నిర్మాణమైనవి. ఆ చట్టము ఫెడరల్ రాజ్యాంగమును యావద్భారతదేశము తిరస్కరించినను రాష్ట్ర స్వపరిపాలనమునకు సంబంధించిన భాగము అమలు జరిగి ప్రత్యేకరాష్ట్రముల ఏర్పాటు జరుగలేదా? ఒక్క ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమున మాత్రము యావద్భారత సమస్యలు, రాజ్యాంగమార్పులు అడ్డుతగులుట విచిత్రము; శోచనీయము.

"భాషాప్రయుక్తరాష్ట్రసిద్ధాంతమును ఆమోదించి కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆ విధముగ నిర్ణయించి, ఇప్పుడు నూతనరాజ్యాంగమును నిర్మాణముచేసే ఈ సమయంలో దానిని వాయిదావేయవలెనని అనుకొనుట ఎంతమాత్రము తగదు.....రాజ్యాంగ పరిషత్తు ప్రథమమున సమావేశమైన తరువాత ఈ విషయమును మొదటనే విచారించునట్లుచేసి ఈఉద్యమమును ముందుకు తీసుకొని పోవలసిందిగ మిమ్ములను కోరుచున్నాను." అని శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు పటేల్ గారికి వారిటీవల సలహాకు అసమ్మతి, ఆక్షేపణ తెలుపుచు వ్రాసియుండిరి. సర్దార్ పటేల్ గారు విశ్వనాథముగారికి ఎట్టి సమాధానమిచ్చియుండిరో తెలియదు. కాని పటేల్ గారు అట్టిఅభిప్రాయమును కలిగియుండుటే ఆశ్చర్యకరముగ నున్నది.

ఆంధ్రులుగాని, కర్నాటకులుగాని, మహారాష్ట్రులుగాని ప్రత్యేకరాష్ట్రముల కోరుచున్న అని 1935 ఇండియా ప్రభుత్వచట్టమును అనుసరించి పేన్వెంటనె, తక్షణము ఏర్పడవలెనని కాదు. రాజ్యాంగ పరిషత్తు తయారు చేయు నూతన రాజ్యాంగ విధానము అమలు జరుగనప్పటికి ప్రత్యేక రాష్ట్రములు ఏర్పడవలెనని మాత్రమె మీరు కోరుచున్నారు. మే16వ తేదీ ప్రకటనము ననుసరించి రాజ్యాంగ విధానము నిర్ణయము చేయుటకు ప్రారంభించిన వెంటనే గ్రూపు, రాష్ట్ర రాజ్యాంగముల ఏర్పాటు సందర్భమున ఆర్థిక, తదితర విషయముల విచారించుటకు ప్రత్యేక ఉపసంఘములు ఏర్పాటు కావలెను. నూతనరాష్ట్ర నిర్మాణమునకు సంబంధించిన అనేక సమస్యల నీ ఉపసంఘములె విచారింప వీలగును. రాజ్యాంగనిర్మాణ మంతయు పూర్తియగువరకు వేచియుండి తిరిగి ఈ సమస్యను పరిష్కరింప పూనుకొనిన కొత్తసమస్యలు ఉత్పన్నము కావచ్చును. అనవసరముగ కాలహరణము జరుగవచ్చును. భాషాప్రయుక్త రాష్ట్ర విభజనప్రస్తావన వచ్చిన "అనవసరముగ రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపములో ఆలస్యము జరుగును." అని పటేల్ గారు అభిప్రాయపడిరి. అట్టి ఆలస్యము ఎందుకు జరుగునో తెలియదు. ఒకవేళ అట్టిది అనివార్యమే అయినను అది అనవసరము కాజాలదు. ఈ సంవత్సరము జనవరి మాసములో కర్నాటక ఐక్యతామహాసభలో ప్రసంగించుచు "భారతదేశము శీఘ్ర అభివృద్ధిని పొందవలెనన్న భాషాప్రాంతములు ప్రత్యేకరాష్ట్రములుగ ఏర్పడవలెను." అని ప్రకటించిరి. "1920 వ సంవత్సరములో కాంగ్రెస్ నిబంధనావళి తయారైనప్పుడు రాష్ట్రముల భాషాప్రయుక్తముగ పునర్విభజించుటే కాంగ్రెస్ చేసిన మొదటి పని" అనికూడా వల్లభాయ్ పటేల్ గారు ఆ సందర్భమున తెలిపిరి. ఇంతలో వీరి అభిప్రాయ మీవిధముగ మార్పుచెందుటకు గల కారణములు దురూహ్యము.

ఏమైనప్పటికిని రాజ్యాంగ పరిషత్తు ప్రథమసమావేశమున ఈ సమస్య ప్రస్తావనకు రాకతప్పదు. కళా వెంకట్రావుగారు రాజ్యాంగ పరిషత్తుకు ఒక మెమొరాండమును పంపిరి. దానిని పురస్కరించుకొని ప్రథమ సమావేశమున ప్రతిపాదించుట కొక తీర్మానమునుకూడ వీరు పంపుదురని భావించుచున్నాము. భాషాప్రయుక్తముగ రాష్ట్రముల పునర్నిర్మాణము జరుగవలసినదనియు, తదనుగుణముగ యూనియను అసెంబ్లీ గాని, గ్రూపు అసెంబ్లీలుగాని తమ రాజ్యాంగమును తయారు చేయవలెనని రాజ్యాంగ పరిషత్తు తీర్మానించుటవసరము. దానిని పురస్కరించుకొని లీగ్ వారు-ముస్లింలందరూ ఉర్దూ భాష మాట్లాడుదురను వాదనపై ఉర్దూ భాష మాట్లాడు ప్రాంతములను ఏకరాష్ట్రముగ నిర్మింపమనీ, సిక్కులు గురుముఖి మాట్లాడె ప్రాంతములను ఏకరాష్ట్రముగ ఏర్పాటు చేయమనీ కోరిన రాజ్యాంగ నిర్మాణమున కొత్తసమస్యలు ఏర్పడునని పటేల్ గారు భయపడి యుండవచ్చును. అట్టి భయము నిర్హేతుకము.

ఆంధ్రులు మాత్రము ఈసమయమున ఐక్యకంఠముతో రాష్ట్ర వాంఛను తెలిపి, సాధనకు కృషి చేయవలెను. డిసెంబరులో జరుగు భాషాప్రయుక్తరాష్ట్రవిభజన మహాసభయందు ఆంధ్ర ప్రతినిధులు ప్రదర్శించు ఐక్యతపై సర్వము ఆధారపడియుండును. ఆంధ్రులు మాత్రము ఏమరక తీవ్రాందోళన చేసి తమ రాష్ట్రమును పొందవలసియున్నది.

బెంగాలులో సంకీర్ణ మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

సభ నాయకులను పిలిపించుకొని సంప్రతించాడని ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి నమ్మకంగా తెలియవచ్చింది.

శరత్ చంద్రబోస్, కిరణశంకరరాయ్, డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారలు వెళ్లి గవర్నరుతో మాట్లాడారు. తను రాష్ట్రంలో సర్వపక్ష ప్రభుత్వ స్థాపనకు అవకాశం ఎంతవరకు వున్నదీ వీరు చెప్పారు.

ఈవిషయమై ఇప్పటివరకూ ఇదమిత్థమని నిర్ణయమేదీ జరగలేదు గాని, గాంధీజీ ఇక్కడ సాగించే సంప్రతింపుల ఫలితంగా ఒక నిర్ణయం చేయగలచ్చునని విషయజ్ఞులైన రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుచున్నారు. బెంగాలులో త్వరలోనే వివిధపక్షాల ప్రాతినిధ్యంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతున్నదనే చాలా మంది గట్టిగా నమ్ముచున్నారు.

బర్లిన్-గాంధీజీ సంభాషణ

(1 వ పేజీ తరువాయి)

గాంధిజీ ప్రధానితోనూ, గవర్నరుతోనూ సంప్రతించాడని తెలుస్తున్నది.

30-వ తేదీ మధ్యాహ్నం 2-15 గంటలకు బెంగాలుప్రధాని సోదేపూర్‌కు వచ్చి మొదటిసారి గాంధిజీతో మాట్లాడాడు.

ఆతర్వాత గాంధిజీ గవర్నరువద్దకు బయలుదేరాడు. ప్రధానికారు ముందూ, దానివెనుక గాంధిజీకారు, దానివెనుక శతీష్ చంద్రసుప్తాగారికారు (ఖాదీ ప్రతిష్ఠాపనకు నెందినవాడు) బయలుదేరినవి.

నిరాహారదీక్ష విరమణము

చిత్తూరు, అక్టోబరు 30: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఎన్. జి. రంగాగారు చిత్తూరుజిల్లా కాంగ్రెస్ నిర్వాహక కమిటీలోని లోపములను దిద్ది యభ్యర్థుల నియామకముతో న్యాయము కలిగించెదనని వాగ్దానమిచ్చినట్లు అనంతశయనం అయ్యంగారు ఢిల్లీనుంచి తంతి మూలముగా తెలియచేస్తూ నిరాహారదీక్షను విరమింపవలెనని కోరినందున చిత్తూరులో 5 దినములనుంచి యుపవాస దీక్షబూనిన కాంగ్రెస్ సేవకుడు శ్రీ బి. కృష్ణమూర్తి రావుగారు ఈ సాయంత్రమునుంచి నిరాహారదీక్షను విరమించుకొన్నాడు.

కలకత్తా పరిస్థితులు

పెద్ద పెద్ద అపరాధపు పన్నులు

ట్రాములు మిలిటరికారులతో సాగినవి

కలకత్తా, అక్టోబరు 30: మనిక్తలా, నారికేళడాంగ, బేనియపుకర్, హావురా, తిల్జల, మొదలయిన ప్రదేశాల స్థితిగతులు తీవ్రత అట్లాగేఉంది.

మధ్యాహ్నము రెండు గంటలప్పుడు తిల్జల ప్రాంతములో పోలీసులు అల్లరిమూకలమీద తుపాకులు ప్రేల్చవలసి వచ్చింది. అల్లరి మూకల బాకుపోట్లవల్లను అయితేనేమి పోలీసుల కాల్పులవల్ల నయితేనేమి 30 మందికి ప్రమాదము అయింది. వారినందరినీ ఆస్పత్రిలకు చికిత్సకోసము చేరవేసినారు.

మిలిటరి శిక్షణము పొందుతున్న నల్లురు స్త్రీలను కాంబెల్ మెడికల్ స్కూలుకు సంబంధించిన ఏడుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినారు. వీరిని గతరాత్రి సియాల్దా ఒకానొక వసతి గృహములో పోలీసువారు పట్టుకొన్నారు. ఒక దేశవాళీబాంబు బ్రద్దలయింది. అంతట పోలీసులున్నూ మిలిటరియున్నూ సోదా చేయడము మొదలు పెట్టినారు. వసతి గృహములో ఉన్న విద్యార్థులను పట్టుకొన్నారు. ఆ వసతి గృహానికి చుట్టుపక్కల ఇండ్లుకూడా సోదా చూసినారు. ద్రావకము జాడీలును, దేశవాళీ బాంబులును, యింకా ఇతర మారణాయుధాలున్నూ దొరికినవి. వాటిని స్వాధీనము చేసుకొన్నారు. ఈ సందర్భములో ఇంకా పదిమందిని అరెస్టు చేసినారు.

అక్టోబరు 26 మొదలు 28 తేదీల వరకున్నూ అయిన సంక్షోభములోనుము కలకత్తా దక్షిణ భాగములో లొమ్మిది ప్రదేశాలలోనూ కలకత్తా ఉత్తర భాగములో ముప్పయిరెండు ప్రదేశాలలోనూ బెంగాలు ప్రభుత్వమువారు పెద్ద మొత్తము అపరాధపు పన్నుగా విధించినారు.

కలకత్తా నుంచి టెలిగ్రాము, టెలిఫోను రవాణాలున్నూ యింకా యితర రవాణాలున్నూ సంక్షోభమునుంచి ఆలస్యము అవుతూ ఉన్నవి.

బెంగాలు ప్రభుత్వమువారి ప్రకటనము.

కలకత్తాలో స్థితిగతులుయాథేగా చక్కబడుతున్నవి. ఈ రోజున కొట్లాటలు లేవు. ద్రావకము కొట్టడమున్నూ లేదు. చాలా లైనులమీద మిలటరి కాపలాతో ట్రాముబండ్లు నడుస్తూఉన్నవి. అయితే బస్సులు టాక్సీలుమాత్రము లేవు. అక్కడక్కడ కత్తులతో పొడుచుకొన్నందువల్ల లొమ్మిదిమందికి గాయాలు అయినవి. అందులో ఆయిదుగురు చనిపోయినారు. అయిదు శవాలను పోలీసువారు పట్టుకొన్నారు. రెండు బాంబులను వేసినట్లున్నూ అందువల్ల ఒకరికి గాయాలు అయినట్లున్నూ తెలిసింది. కలకత్తా ఉత్తర భాగములోనూ మధ్యభాగములోనూ ఖాళీ చేసిపోయిన ఇండ్లను బాకాసులను తగుల బెట్టినట్లు తెలిసింది.

హావురాలో ఒక బారకాసును దుండగులు తుపాకులతోనూ ఇంకా ఇతర మారణాయుధాలతోనూ ముట్టడించినారు. 18 మందికి బలమయిన గాయాలు అయినవి. వారిలో ఇద్దరు చనిపోయినారు. 13 కి సామాన్యమైన గాయాలు అయినవి. ఒకరిని బాకుతో పొడిచినారు. ఇంకొక 3 ప్రదేశాలలో దేశవాళీ బాంబులు ప్రేలినవి యెవరికిన్నీ గాయాలు కాలేదు. పోలీసులు తుపాకులు ప్రేల్చినారు. ఈరోజున 50 మందిని అరెస్టుచేసినారు.

మంగళవారమునాడురాత్రి కలకత్తా ఉత్తరభాగములో ముగ్గురు భారతీయసోల్జర్లను వారి ముందుగుండుసామాను అయిపోయేసరికి బాకుతో పొడిచివేసినట్లుగా వదంతి బయలుదేరింది. అది విచారించగా అబద్ధము అని తేలింది. ఆ బాకుపోట్లు తగిలినవారు ముగ్గురున్నూ ఉల్టాడాంగలో ఉన్న మిలిటరివంటబాంధ్లు. వాండ్లదగ్గర ముందుగుండుసామాను ఏమీ లేదు. యూనిఫారములోమాత్రము ఉన్నారు. వారిలో ఒకడు ఆస్పత్రిలో చచ్చిపోయినాడు. మిగతా ఇద్దరున్నూ ప్రమాదావస్థలో ఉన్నారు.

పంజాబు రెజిమెంటు మూడువందల మందిని బెంగాలు అస్సాము రైలుబండ్ల కాపలాకోసము నియమించినారు.

యథాప్రకారము

కలకత్తా, అక్టోబర్ 31: ఈరోజు పువయము కలకత్తా నగరములో మిలటరివారు తుపాకులు కాల్పులసివచ్చింది. అందువల్ల ఇద్దరు చనిపోయినారు. ఒకరికి గాయాలు అయినవి. మధ్యాహ్నము పన్నెండు గంటలకు పోలీసువారికి తెలిసినదానినిబట్టి ఏడుగురికి బాకుపోట్లుగాయాలు అయినవి. వారిలో ఒకడు చనిపోయినాడు. ఆరు ఇండ్లకు నిప్పు పెట్టినారు. అయితే ఖాళీ ఇండ్లకున్నూ ఖాళీచేసిన బారకాసులకున్నూ అగ్నిప్రమాదము సంభవించింది.

కార్మికసంఘాల బిల్లు

అసెంబ్లీలో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 30: కార్మిక శాఖా సభ్యుడు జగ్జీవన్‌రాం ప్రతిపాదించిన ట్రేడ్ యూనియన్ బిల్లుపై ఇవాళ చర్చ జరిగింది. రంగాగారు ప్రతిపాదనను బలపరుస్తూ కార్మిక సంఘాలు మత నిధేదాల కాలవాలమైఉంటే అలాంటి సంఘాల కీబిల్లు వర్తింపరాదన్నారు.

ముస్లింలీగు సభ్యుడు ఇస్హాక్ సెయిట్ గారు బిల్లును సెలెక్టుకమిటీకి గాక ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనే నిమిత్తం సర్క్యులేషనుకు పంపాలన్నారు.

సర్ కవాస్జీ జహంగీర్ గారు అన్ని విషయాలనూ విచారించాలనీ, త్వరపడి శాసనం చేయరాదనీ అన్నారు.

గాడ్గిల్ గారు మాట్లాడుతూ బిల్లును ప్రజాభిప్రాయం తెలుసుకునే నిమిత్తం సర్క్యులేషన్‌కు పంపరలసిన అవసరం లేదన్నారు.

గాడ్గిల్ గారి ప్రసంగం పూర్తికాక ముందే అసెంబ్లీ గురువారానికి వాయిదా వేయబడింది.

భారతజాతీయ సైనికులకు ఉద్యోగాలు

ఎసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30: 'భారత జాతీయ సైనికులుగా నుండిన వారికి ఉద్యోగము లిచ్చు విషయమున కేంద్ర ప్రభుత్వమువారు యెట్టి నియమ నిషేధములూ విధించియుండలేదు.' అని శ్రీ ప్రకాశ్ గారడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకముగ సమాధాన మొసంగుచు దేశరక్షణ శాఖ కార్యదర్శి శ్రీ లెజ్జా గారు నేడు భారత శాసనసభలో తెలిపిరి.

కలకత్తాలో సైనికులు

'ఆగస్టు 16 వ తేదీన, మత సంబంధమైన అల్లరులు ప్రారంభమైన నాడు, కలకత్తాలో 3,729 మంది బ్రిటిషు సైనికులుండిరి. ఆ నాడే కలకత్తాలో 23,383 భారత సైనికు లుండిరి. మతకలహములను అణచివేయు బాధ్యత సివిల్ అధికారులది. సివిల్ అధికారులకు తోడ్పడుటకు యెంతమంది సైనికులు అవసరము అను విషయము అభిప్రాయమునకు సంబంధించినది. అల్లరుల నడంచుటకు చాలినంతమంది భారతసైనికులు యిప్పుడు కలకత్తాలో నున్నారని సైనికాధికారుల యభిప్రాయము అని దేశరక్షణశాఖ కార్యదర్శి దేవేంద్రలాల్ ఖాన్‌గారి ప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పిరి. అ. ప్రె.

కేంద్రశాఖల భవిష్యత్తు

ఐ. సి. ఎస్. ఇండియన్ పోలీస్ శాఖల భవిష్యత్తును గురించి సర్దార్ మంగళ్ సింగ్ గారు చాలా ప్రశ్నలు వేశారు. ఈ శాఖలలో ఏర్పడే ఖాళీలకు యుద్ధంలో పనిచేసినవారిని నియమించడం ఇక నిలిపివేయు బడుతుందని ఇండియా మంత్రిచేసిన ప్రకటనను సర్దార్ పటేల్ తన సమాధానంలో ఉదహరించాడు. కేంద్ర సెక్రటేరియెట్ పునర్నిర్మాణం విషయమై లోగడ టౌన్‌హాలు కొన్ని సిఫార్సులు చేసి వున్నాడనీ, దీని వివరాలను పరిశీలించడ మవుతున్నదని కూడా అన్నారు.

పంజాబు ప్రభుత్వం సుప్రీమర్ సర్వీసులను వుంచుతో దలచిందా అని మంగళ్ సింగ్ గారు తిరిగి ప్రశ్నించారు. తమ ప్రభుత్వ శాఖలపై తమకే ఎక్కువ అధికారం వుండాలని పంజాబు ఇటీవలకోరిన మాట నిజమేనని పటేల్ గారు బదులు చెప్పారు.

సుప్రీమర్ సర్వీసులో కాంగ్రెసువారు చేరడానికి అభ్యంతరం లేదనికూడా అన్నారు.

యుద్ధంలో పనిచేసినవారిని అస్సాం ప్రభుత్వం తీసుకొన్నదికదా అని రోహిణీ కుమార్ చౌధరీగారు ప్రశ్నించారు.

అస్సాం తన నిర్ణయాన్ని మార్చు కుంటుందని పటేల్ గారు సమాధానంచెప్పారు.

కలకత్తా తూర్పుభాగాన ఉన్న శివాడ గ్రామములో రాళ్లుతువ్వుకొని కొట్టుకోడమున్నూ ద్రావకము కొట్టడమున్నూ సంభవించింది. ముగ్గురు కాలవలో పడతోసివేశవాన్ని ఒకదాన్ని పోలీసులు బయటికి లాగినారు. కలకత్తా ఉత్తర భాగములో ట్రాము బండ్లు నడవకుండా అటకాయించినారు.

కలకత్తా అల్లరులలో మద్రాసీబలయిన నష్టం

విచారణకు ఉపసంఘ నియామకం

చెన్నపట్నం, అక్టోబర్ 31: కలకత్తా అల్లరుల వల్ల మద్రాసీయులు ఎంతనష్టపోయారో విచారించడానికి ఒక ఎం. ఎల్. ఏ. ను పంపుతారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో దిగువ మూర్తి రాము స్వామిగారి పేరు వినవస్తోంది.

భూమిశిస్తు విధాన సంస్కరణ

కేంద్రశాసనసభలో ఖరెగట్ సమాదానం

న్యూఢిల్లీ, అక్టోబరు 31: భూమిశిస్తు విధానాన్ని సంస్కరించాలనీ వ్యవసాయదారులకీ ప్రభుత్వానికీ మధ్యనున్న దళారులను తొలగించాలనీ రాష్ట్ర ప్రభుత్వాలు అభిలషిస్తున్నవనే విషయం కేంద్రప్రభుత్వానికి తెలుసునా అని నేర గోవిందదాస్ గారు ప్రశ్నించారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి సర్ ఫిరోజ్ ఖరేగట్ గారు లిఖిత సమాధానం ద్వారా, మొత్తము 11 రాష్ట్రాలలోను 5 రాష్ట్రాల గవర్నర్లు ఇలాంటి ఉద్దేశాన్ని ఎరుకపరిచినట్లు తెలియజేశారు.

ప్రశ్న: 1935 ఇండియా ప్రభుత్వ చట్టం కింద ఈ దళారులు ఏమైనా పరిహారం ఇవ్వరలసి వుంటుందా?

జవాబు: ఇవ్వరలసి వుంటుంది.

చైనా అంతర్యుద్ధం

అంటంగు ఆక్రమణ

నాంకింగ్, అక్టోబర్ 30: చైనా ప్రభుత్వసేనలు దక్షిణ మంచూరియాలోని అంటంగును ఆక్రమించినవి. ఇప్పుడు ప్రభుత్వసేనలు యీశాన్యం గా దండయాత్ర సాగించి కమ్యూనిస్టులను వెంటాడి తరుముచున్నవి. కమ్యూనిస్టు సేనలు సుంగారీ నదివరకు పోవలెనని పరుగెత్తుచున్నవి. అక్కడికి ఆగిచేరకుండా మధ్యలోనే ఛేదించవలెనని ప్రభుత్వసేనలు ప్రయత్నించుచున్నవి.

చెంగ్చూనగరవీధులలో పోరాటం జరుగుచున్నదనే వార్త గృహపడలేదు. చైనా ప్రభుత్వపక్షమున్నూ, కమ్యూనిస్టులున్నూ ఏమరతు పద్ధతులమీద ప్రస్తుతం తాత్కాలికంగా సమరం విరమించవచ్చునో నూచిస్తూ చైనాలోని డెమొక్రాటిక్ లీగు ఒక సలహాను వుభయపక్షములకు అందచేసింది. కాని ఉభయపక్షాలు కొన్ని ముఖ్యాంశములలో భిన్నాభిప్రాయాలు కనపరచినందున డెమొక్రాటిక్ లీగు వారు తమ సలహాను ఉపసంహరించుకొన్నారు.

గాంధిజీతో శరత్‌బోస్ సంప్రతింపు

కలకత్తా, అక్టోబరు 31: శరత్ చంద్రబోస్ గారు ఈ ఉదయం గాంధిజీతో సంప్రతించారు. అచ్యుత పట్వర్ధన్, రామ మనోహర లోహియాలుకూడా నేడు మహాత్మునితో మాట్లాడారు.

సరిహద్దు రాష్ట్రంలో జిన్నా పర్యటనం?

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: సరిహద్దు రాష్ట్రంలో జిన్నాగారు పర్యటనం చేయబోతున్నారనే ఒకవార్త ప్రకటితమైంది. ఇది నిజమైన వార్త కాదనీ, ఆ రాష్ట్రంలో పర్యటనల చేసే ఉద్దేశం ప్రస్తుతం లేదనీ జిన్నాగారు తెలియజేస్తున్నారు.

పార్లమెంటరీ కార్యదర్శులకు కొత్త కార్య భారం

మద్రాసు, అక్టోబరు 31:

గ్రామసంఘాలు సమర్థంగా పనిచేసేటట్లు మార్చడానికీ, ప్రభుత్వోద్యోగుల సహకారాన్ని సంపాయించడానికీ ఒక్కొక్క పార్లమెంటరీ కార్యదర్శి కదరిమీద రెండేసిజిల్లాలను వప్పగించారు. గ్రామసంఘాలకూ ప్రభుత్వశాఖల ఉద్యోగులకూ లయజాన్ ఆఫీసర్లుగా ఉండడం వీరిపని. గ్రామాభ్యుదయ ప్రణాళిక ఎట్లా పనిచేస్తున్నదో చూసి అధికారులను హెచ్చరించడం వీరిపని.

గ్రామాభివృద్ధి అధికారులకో ప్రత్యేక సంబంధం ఏర్పరచుకొని, ప్రజలకు కావలసిన తోడ్పాటు కంట్రోలు వస్తువులూ ఇత్యాది సౌకర్యాలు కలిగిస్తూ ఉండడం వారిపని. నెలలో 10-15 రోజులు సంచారంచేసి ప్రధానికి నివేదికలు సమర్పించాలి.

ఈక్రింది విధంగా ప్రయాణకార్యదర్శులకు ఆ యా జిల్లాలు అప్పగించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉభయ విశాఖజిల్లాలు.

శ్రీ త్రోవిడి వీరరాజు ఉభయ గోదావరులు.

శ్రీ బయ్యా సూర్యనారాయణమూర్తి కృష్ణా.

శ్రీ వెన్నెలకంటి రఘుపయ్య గుంటూరు, నెల్లూరు.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి చిత్తూరు, కడప.

శ్రీ నాయుడుపేట కంకరాడ్డి అనంతపురం, కర్నూలు, బళ్లారి.

కార్యాలయం మార్పు

హైకోర్టు ఆవరణలో నున్నటువంటి జిల్లా నాయికులు సైనికులు వైమానికులబోర్డు కార్యాలయం నవంబరు 1 వ తేదీ నుంచి యస్. బి. ఏ. ఏ. గ్రౌండ్సుయందలి హోటళ్ల బ్లాకు మార్చబడును.

కాలిమీద పుండ్లచే బాధపడకుడు

జాంబక్ బాధను పోగొట్టి గారడీలాగున మాన్పును.

జాంబక్ బాధను యెట్లా మాన్పినదా, వ్రణములనుంచి రక్తము కారుట యెట్లు పోగొట్టినదా యని మీ రాశ్చర్యపోవుదురు. మీరు చేయునదల్లా, జాంబక్ బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని శుద్ధిపర్చిన మూలికల నూనెలు త్వరగా చర్మము లోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.

ఏజంట్లు:— దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వుకలియు లేదు.

మీ ఫ్లాష్‌లైటును అసలయిన EVEREADY TRADE MARK ఎవరెడీ సెల్లు, బల్బులతో మరల నింపుడు.

-అవి చాలకాలము మనును!

NATIONAL CARBON COMPANY (INDIA) LTD.
CALCUTTA, BOMBAY, DELHI, MADRAS.

Copyright-N C C (India) Ltd N.A.S. 210-6



నవకుసుమము

చల్లగా కడిగి మృదులపరచు గుణము కలిగిన బాస్‌ఫా టీరోజ్ సబ్బు మీ చర్మమును పరిశుభ్రము గను పట్టువలె మృదువుగను ప్రాతఃకాల కుసుమము వలె మనోహరముగను ఉంచును.

Basta TEAROSE SOAP

BOMBAY SOAP FACTORY

ప్రజాదరణ పొందిన మా "టీరోజ్" సబ్బుల అనుకరణములను చూచి మోసపోకుడు.

"భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణాన్ని సాధింపలేకుంటే ప్రజాపరిషత్తు నిర్వీర్యమైన సంస్థ అవుతుంది"

నూతనరాష్ట్రముల ఏర్పాటుకు అమాత్యపథకంలో అవకాశంలేదనటం కంటే విచ్ఛిన్నకరమైన వాదన వేరొకటి వుండదని డాక్టర్ పట్టాభి

చెన్నపురి, అక్టోబరు 30: "నూతన రాష్ట్రాలను నిర్మించి, ఆ ప్రకారంగా నూతన రాజ్యాంగాన్ని ఏర్పరచలేని రాజ్యాంగ పరిషత్తు నిర్వీర్యసంస్థే అవుతుంది. అమాత్య పథకంవారి మే 16 వ తేదీ ప్రకటనలో నూతన రాష్ట్రాలకు తావులేదన్న వ్యాఖ్యను మించిన విచ్ఛిన్న వాదన మరొకటి ఉండదు." అని డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు ఆంధ్ర పత్రిక ప్రతినిధి భాషా ప్రయుక్త రాష్ట్రాల గూర్చి ఇంటర్‌వ్యూ చెయ్యగా చెప్పారు.

డా॥ పట్టాభి ఇంటర్‌వ్యూ

ప్ర:—రెండేళ్లవరకు వేచియుండాలని ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి పటేల్ చెప్పిన మాటపై తమ అభిప్రాయం ఏమిటి?

స:—ఆంధ్రరాష్ట్రం రావడానికి రెండేళ్లు పడుతుందని పటేలు అని ఉంటే మనకు వచ్చినతంటా ఏమీలేదు. అది ఒక రాజ్యాంగవేత్తయొక్క అనుభవపూర్వకమైన అభిప్రాయం మాత్రమే. రాజ్యాంగ పరిషత్తులో ఆంధ్రరాష్ట్రం ఒక అచ్చులో పోసేస్తే వచ్చేదికాదు. నేను వ్రాయబూనిన దాన్నిబట్టి కూడా రాజ్యాంగ పరిషత్తు వారి మొదటి సమావేశంలో సరిహద్దు నియామక సంఘాన్ని కాదుసుమా-రాష్ట్ర పునర్విభజన సంఘాన్ని ఒకదాన్ని నియమిస్తూ ఒక తీర్మానం చెయ్యాలి. పరిషత్తు సమావేశంలో ఉన్నప్పుడు ఇప్పుడుఉన్న 11 రాష్ట్రాల ప్రకారం తంతునడపరాదు. రాష్ట్ర పునర్విభజనజరిగి 14 లేక, 15 రాష్ట్రాలుఉన్న లెఖ్ఖలో జరగాలి. అంటే-సరిహద్దు నిర్ణయసంఘ నియామకం మరికొంతకాలం అగవచ్చు. ఆవేశాలు తగ్గాక, కోపతాపాలు చల్లారాక, సమస్యలు చూచాయగా పరిష్కార మయ్యాక ప్రశాంతమైన సమయంలో జానిసంగతి చూచుకోవచ్చు. ఐతే జరగబోయే రాష్ట్ర రాజ్యాంగ నిర్మాణం మటుకు ఉన్న రాష్ట్రాలు ఉన్నట్లుగాకుండా, రాష్ట్రాలు వుండవలసిన తీరుకు ప్రత్యక్షంగా సంబంధించి వుండాలి. ఉదాహరణకు వెక్షను (ఎ) తీసుకుందాం.

మే 16 తే అమాత్య ప్రకటనలో వుదహరించబడిన మద్రాసు, బొంబై, సంయుక్త రాష్ట్రాలు, బీహారు, సంయుక్త రాష్ట్రాలు ఒరిస్సా అన్నదానికి బదులు, ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాతు, బీహారు, ఒరిస్సా, సంయుక్త రాష్ట్రాలుగా అన్వయం చెప్పుకోవచ్చు. అనిభంగా తీర్మానించుకోవాలి. నూత్న రాజ్యాంగం అమలులోకి వచ్చేటప్పుడు, కొత్త ఎన్నికలు జరిగేటప్పుడు, నూత్న రాష్ట్రాలే ఎన్నికలు జరిపించాలని ఉండాలి. శాస్త్రీయంగా అందుకు రెండేళ్లే మిటి—అంతకంటె ఎక్కువ కాలం గూడా తీసుకోవచ్చు. సర్దారు పటేలుగారి అభిప్రాయంగూడ ఇంతకు భిన్నమని అనుకోను. ఏరాష్ట్రంలో గాని అల్ప సంఖ్యాకులైన భాషలవారిని రక్షించటం ఎల్లాగా అని చిక్కించటం మన ధర్మమైనా, సరిహద్దు గీత ఎక్కడ గియ్యాలి అనే వివరాలనుగూర్చి రాజ్యాంగ పరిషత్తును బాధించలేము.

సర్ బి. ఎన్. రావు ప్రకటనపై వ్యాఖ్య

ప్ర: ఈ సందర్భంలో సర్ బి. ఎన్. రావుగారి సూచనలపైతమ అభిప్రాయం ఏమి?

స: రాజ్యాంగ పరిషత్ సభ్యుడైనందుకల్ల వాటిని గూర్చి బహిరంగంగా చర్చించటం నాకు ఉచితంగాదు అందులో నూ అదిరహస్య పత్రంగా పంచిపెట్టినప్పుడు.

ప్ర: "ఆ రాష్ట్రాలు" అని అమాత్య పథకంలో ఉన్న మాటకు "ఇప్పుడు ఉన్న రాష్ట్రాలు" అని వ్యాఖ్య చెయ్యటం సమంజసమేనా?

స: అల్లాంటి వ్యాఖ్య అసందర్భమైనదే. రాష్ట్రాలయొక్క, కేంద్రం యొక్క పరిపాలనకు అనుకూలమైన ప్రాంతాలుగా ఈ దేశాన్ని రాజ్యాంగ పరిషత్తు విభజించలేదంటే, దేశంయొక్క భౌమిక, సాంస్కృతిక, భౌగోళిక, చారిత్రిక సాంప్రదాయాలకు అనుగుణ్యమైన రాజ్యాంగాన్ని నిర్మించలేక పోయిందంటే అంతకంటె నిర్వీర్యమైన సంస్థ ఇంకేమి ఉంటుంది?

ఈప్రమేయంలో నేనో మాటప్రశ్న వేస్తున్నాను. ఢిల్లీ ఏదైనా ఒకరాష్ట్రంలో చేరటానికి హక్కుకలిగి వుందా? లేదా? అని. ఢిల్లీనిగూర్చి ఎక్కడ ప్రస్తావన నాకు కనిపించలేదు. అంతమాత్రాన భారతదేశాన్నంతా అది ఛేదింపబడిందని అంటామా? ఎక్కడో అక్కడ దాని ప్రస్తావిచ్చితీరాలి. బహుశః దానంతట దాన్ని ఒక రాష్ట్రంగానే నిర్మించవచ్చు. యమునకు పశ్చిమాన వున్న అంబాల, ఢిల్లీ డివిజన్లను యమునకు తూర్పునవున్న ఆగ్రా, మీరట్ ప్రాంతాలను చేర్చి ఒక రాష్ట్రం చెయ్యవచ్చు. 1931 లో జరిగిన రౌండ్ టేబిల్ మహాసభలో ఇలాంటి స్కీము ఒకటి వచ్చింది. కాబ్రెట్ స్కీం అని అది ప్రసిద్ధిగాంచింది. 1925 సం॥పు పత్రం ఒకటి దీనికి సంబంధించిందే, నేను చూశాను.

చిరకాలంగా నిలిచి ఉన్న విషయాలు ప్రజాబాహుళ్యానికి అంతగా తెలియవు. మూటవరసకు మద్రాసు ఎన్నికకి సంబంధించకుండా ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉంచతామనుకోండి, మనం అల్లా చెయ్యరాదని ఏమున్నా ఉందా? అమాత్య పథకంలో "ఆ రాష్ట్రాలు" అని ప్రమేయం వచ్చిన చోట "ఇప్పటి రాష్ట్రాలు" అని అర్థం ఎన్నడూ కాదు.

రాజ్యాంగ నిర్మాణ వ్యవహారం స్వతంత్ర్యమైన కార్యకలాపం. నే నుపాత ఇంతేని పడగొడతున్నాను. మళ్లీ కడుతున్నాను. అప్పుడు వెనక ఉత్తరాన పడకగది ఉండకూడా అని ఇప్పుడూ పడకగది ఉత్తరానే కట్టాలనీ ఉన్నదా? దక్షిణాన మేడమెట్లు వెనక ఉన్నాయని ఇప్పుడూ అక్కడే పెట్టాలనే నిర్బంధం ఏమున్నా ఉంటుందా? అంతకన్న విచ్ఛిన్నకరమైనవాదన వేరొకటి ఉండదు.

మన రాష్ట్రాలను పునర్నిర్మాణం చెయ్యటానికి మనకు స్వేచ్ఛ ఉండాలి. తక్షణమే అది మనకు సాధ్యంగాక పోవచ్చు. అయితే రాజ్యాంగంమటుకురాష్ట్ర పునర్నిర్మాణ వ్యవస్థపైనే జరగవచ్చు. పరిహద్దు నిర్ణయసంఘంవచ్చి పరిహద్దులను తర్వాత నిర్ధారణ చెయ్యవచ్చు.

భాషామండలాల పాలన

పెద్దబిక్కు ఎక్కడంటే ద్విభాషా మండలాలపాలన పరిష్కారంలో. ముద్రాసు వ్యవహారం బొంబై అల్లాంటిదే, కలకత్తా అంతా ఏకభాషా ప్రాంతమైనా వివిధ ప్రాంతాలవారులూ అక్కడున్నారు. ఢిల్లీ విషయంకూడా సమస్యే. బళ్లారి, గంజాంజిల్లాలు, సేలంజిల్లాలో కొన్ని భాగాలు, చిత్తూరు, ఉత్తర ఆర్కాటు, చెంగల్పట్టు జిల్లాలు ఇవి సమస్యలే. గతంలో నిత్యమూ ఆప్రాంత ప్రజలు చాలా ఉద్రేక కారణాలైన సంగతి మనకు తెలిసించే. వీటినీ వాళ్లీ పేచీలకు తావులేకుండా పరిష్కారం చెయ్యాలి. భాషకు సంబంధించిన అల్ప సంఖ్యాకుల హక్కుల రక్షణే చాలా చిక్కు వ్యవహారం. రాజ్యాంగ పరిషత్తువారు ఎదుర్కొని పరిష్కరించవలసిన వ్యవహారాత్మ్యం ఇదే.

విషయ సేకరణ సంఘం

ప్ర: విషయసేకరణ సంఘంవల్ల ప్రయోజనం ఏమున్నా ఉంటుందా?

స: ఈ సంఘంవచ్చి, పనిచేసే లప్పటికి రాష్ట్రానికి రాష్ట్రానికి సరిహద్దుల విషయం చూడవలసి ఉంటుంది. లేదా ఆపాటికి తేల్చవలసిన సమస్య ఇదే అవుతుంది.

"విషయ సేకరణ సంఘాలవల్ల విశేష ప్రయోజనం ఉన్నా, ఇవి లోట్లుఎంతయ సంఘాలుగా పరిణమిస్తయి. అందువల్ల పెద్ద చిక్కులుగూడా రాగలవు. అని ఒకసారి చూడకోవలసిన భారం మనపైన ఉంది.

మద్రాసు విషయం

ప్ర:—రాష్ట్రాలుకర్నిర్మాణం జరిగే వ్యవహారం మద్రాసు సంగతి ఏంకావాలి?

స:—మద్రాసు సమస్యను మూడు విభాగాలుగా పరిష్కరించవచ్చు. ఒకటి-ఆంధ్రరాష్ట్రంలో చేర్చడం అ విధంగా కోరవచ్చు. రెండు-అది తమిళనాడులో చేర్చినట్లయితే- ఆంధ్రులకు నష్టపరిహారం ఇవ్వడం, మూడు-ఢిల్లీ లాగేనిడిగా ప్రత్యేకంగా ఉంచడం. కాని ఈ మూడింట్లో గూడా కొన్ని చిక్కులు ఉన్నాయ్. మద్రాసును ఆంధ్రులూ, తమిళులు పంచుకోవచ్చునని అభిప్రాయంగూడా ఉంది.

ఈ సందర్భంలో 21-6-37 తేదీన లిన్లిత్గో ప్రభువుచేసిన ప్రకటన ఒకటి నాకు జ్ఞాపకం వస్తోంది. గవర్నర్ల ప్రత్యేకాధికారాలు, ప్రత్యేకహక్కులూ ఒక గదిలోనూ, మంత్రుల శాఖలూ అధికారాలు వేరేగదిలోనూ ఉన్నట్లవవచ్చు. ఈ రెండు గదులకూ మధ్యన ఉన్న నడవ ఉభయులూ వాడుకోవచ్చు. దానిమీద ఇద్దరికీ అధికారం ఉంటుంది. అని లిన్లిత్గో స్ఫురింపచేశాడు. ఇదే విధంగా తమిళవాడు, ఆంధ్రరాష్ట్రాలు స్వతంత్రంగా, విడిగా వ్యవహరిస్తూ కూడా మద్రాసును ఉమ్మడి ఆస్థిగా అనుభవించ వచ్చు అనే వారి అభిప్రాయం. మొదటిసారి వింటే ఇంపుగానే ఉండవచ్చు. లోతుగా ఆలోచిస్తే ఆమోజా నిలుస్తుందా అన్న విషయం తేల్చుకోవాలి.

MEMORY OF Quality STAYS LONG AFTER PRICE IS FORGOTTEN

బ్లడ్ విటా: నీరసించి బలహీనపరచు వ్యాధులు కన్నిటికి సుపయోగపడును. మన భారతప్రజలలో నూటికి 70మంది దైనందిన కృత్యములను చేయుచున్నప్పటికి నిజముగా ఆరోగ్యముచెడి, అన్నివిధములైన అంటువ్యాధులు, అస్థిసంబంధమైన వ్యాధులకు లోనగుచున్నారని వైద్యశాస్త్రప్రవీణులు అభిప్రాయపడుచున్నారు. భారతప్రజానీకములో సామాన్యముగా నున్న వ్యాధులు, క్షయ, మలేరియా, కామెర, జ్వరము, ప్రేగులు సంబంధమైనవ్యాధులు, కాలిపోవుట, జీవశక్తిలోపించుట మున్నగునవియై యున్నవి.

బ్లడ్ విటా: దీనియందు సమపాళ్లలో నిటమిన్, ఖనిజద్రవ్యములు, నిరూపితమైన వైద్యగుణము గల అమూల్యములగు దేశీయ ఓషధులు చేరియున్నవి.

బ్లడ్ విటా: అనగా చేతనత్వము, జవసత్వములు, మంచి ఆరోగ్యము. ఏ వయసులో నైనా, స్త్రీపురుషులు, అన్నిరుతువులలో వ్యాధులు, అంటువ్యాధులను నిరోధించు శక్తికలిగియుండుట యని గ్రహింపవలెను. కోరినవారికి వివరములుగల కేటలాగు, డాక్టరు కరపత్రములు పంపబడును.

BLOOD-VITA
Arthur Leka Hafner Babies
MEDICAL RESEARCH LABORATORY
9 & 9 CENTRAL AVENUE, CALCUTTA.

డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, కెంబుదాస్ వీధి, మద్రాసు

మీకు రు. 1,000 నజాలుచేస్తాను

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు, మెస్మరిజం పవరు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవారెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే కాపాడుతుంది. దుష్టగ్రహదోషమంటుడు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవసాయాలతోను, ఉద్యోగంలోనూ జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతపరిణామాలు తెలిసికొన్నట్లయితే ఇరవై రు. 1-15-0, 3 రు 5 లు 12 ధర రు 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజీ రు 0-13-0 లు అధికం. 1 (2-69)

పనిచేయకపోతే ఇరవై రు. వాపసుచేస్తాం

MOHINI BHANDAR, P. B. No. 233, (A. P. M.) LAHORE.

రాయలసీమ బ్యాంకు లి

హెడ్ ఆఫీసు: బళ్లారి.

1946-వ సంవత్సరం నవంబరు 4-వ తేదీన యీ బ్యాంకు బ్రాంచియొకటి అనంతపురం జిల్లా హిందూపురములో తెరువబడునని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారము నిర్వహింపబడును.

బళ్లారి. 29-10-46. } మీ నమ్మిన బి. వి. శేషగిరిరావు, బి. కామ్. సెక్రటరీ.

ఇండియా స్వంతము మీ స్వంతం కూడ.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరఫున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెన్‌స్లనేడ్, మద్రాసు.

మీకు 'ఆస్పిరిన్' అవసరమైతే ఒక Alasil TABLETS Aspirin with a Difference

వాటి ప్రత్యేకతను గమనింపుడు!

పరిశుద్ధమైన "ఆస్పిరిన్"తో ఆహారకోశమునకు శమనము కల్గి యున్నదియు, ఆమ్ల పిత్తమును హరించునదియునగు ప్రసిద్ధమైన "అలకాల్"ను కలిపి శాస్త్రపద్ధతులతో చేయబడినవి కాలప్రసిద్ధి పొందిన యీ బిళ్లలు చాల ఉపయోగమైనవి "అలసిల్" బిళ్లలు

1. నొప్పిని త్వరలో నివారించును.
2. జ్వరశక్తిని వృద్ధిపరచి, ఆహారకోశమునకు శమనము కలుగజేయును.
3. ఎక్కువగాతయారైన "ఆమ్లము"ను విరుగజేయును
4. చెడుగుణములు గాని, మందువలని ప్రమాదముగాని లేవు.
5. మందు అభ్యాసము తగుగావీయదు.

"అలసిల్" బిళ్లలు నొప్పిని అద్భుతముగ నివారించుటచేతనే వాటిని ప్రముఖ వైద్యులందరు ధారాళముగ వాడుచున్నారు.

"అలసిల్" బిళ్లలు తలనొప్పి, వెడిశము, పళ్లనొప్పి, నరములనొప్పి, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, తుంటి నొప్పి, కొంతకాలము నకు తిరిగి వచ్చే నొప్పులు, నిద్రరాక పోవుట, ఆమ్ల పిత్తము వలన కల్గు జ్వరసంబంధ వ్యాధులకు వాడవలెను.

ఆస్పిరిన్‌తో తయారుచేయబడిన క్రొత్తరకపు బిళ్లలు

అన్ని కెమిస్టులవద్దను, మందుషాపులలోను దొరుకును.

స్టిరిబ్యూటర్సు:—
గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 205, మద్రాసు, మరియు బొంబాయి, కరాచీ, కలకత్తా.

పాత్రుడుగారి బాలసంజీవిని (Reg.d)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లాపాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం P. O.

మలేరియా, ఫ్లూ యంజా, తదితర జ్వరములన్నిటికిని

బాట్లివాలా ఏగ్ మిక్శ్చర్ మరియు మాత్రలు

వాడుడు. బి. ఎన్. ఎస్. డాక్టర్లచే శిఫారసుచేయబడినది. కెమిస్టులవద్దను, పరుకుండుకొఱకు ముఖ్యమైన దొరకును. బోర్ సెల్లింగ్ ఏజంట్లు:—

P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY, 2. TEL. ADD. LIGATURE.

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

303, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.

Tel:— "Beloved."

పోస్టాఫీసు:—249, నాగ్ దేవస్ట్రీట్, బొంబాయి. 3.

ఫోన్: 21665. "Tel: Sampathco"

రైస్ మిల్లర్లు, పిండిమరలు, రోటరీ యూనెమరలు, ఫిల్టర్ ప్రెస్ మరియు పీటి కన్నిటికి విడిభాగములు అమ్ము వ్యాపారస్థులు. మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు, రబ్బరులు, మరియు శ్రేష్ఠమైన ముడి బిరన్ స్ప్లిట్ పుల్లీలు, పాపుకట్లింగులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషినరీ భాగాలుకూడ సరఫరా చేయదగును.

బిడ్డకు మంచి ప్రారంభ మొసంగుము

చిన్నపాపాయి. అతణ్ణి సంతోషయుతుడు, ఆరోగ్యవంతుడూ అయిన పురుషునిగా తయారుచేసే భారం మీది. అతని ఆహారము సరియైనదిగా చూడడము మీ ముఖ్యతి ముఖ్యమైనవిధి. అతనికి లాక్టోజన్ ఇమ్ము.

లాక్టోజన్

పసిపిల్లల శరీర పుష్టికీ, వృద్ధికీ కావలసిన ద్రవ్యాలన్నీ సమపాళ్లలో లాక్టోజన్‌లో కలవు. లాక్టోజన్ ఆరోగ్యకరమైన చనుబాలను పోలి పరిశుభ్రముగా నుండును. అది తీరగుణసమృద్ధికలది. శాస్త్రపద్ధతులలో గడ్డ కట్టించి తయారుచేయబడినది. చాల సులభపుగా జీర్ణ మగును. ఎంతే సున్నితమైన పసిపిల్లవాడైనా సరే పుట్టుకనుండీ, లాక్టోజన్‌నే పూర్తి ఆహారంగా వుపయోగించవచ్చును.

బాలింతలకు, బాలింతలకు, సులభంగా అర్థమయ్యే అనుభవ పూర్వకములైన సలహాలు "లాక్టోజన్ మదర్ బుక్కు"లో వివరించబడినవి. మద్రాసులోని పో. బా. 180. నెస్లెల్స్ (Nestle's) వారికి 4 అణాల తపాలి బిళ్లలు పంపించి మీ రొక ప్రతిని సంపాదించుకొనుడు.

PG-NIL-12



సినిమా తారలకు శరీరకరహితమైన మృదువర్ణపు తనయొక్క లావణ్య విలాసమునకు చెందు ఎక్కువ విలువైనది — ఇది ఆమె యొక్క వ్యవహారిక జీవనమునకు వెలలేనిభాగ్యము. అందువలననే ఇండియాలో నుప్రసిద్ధ సినిమా తారలందరు తమయొక్క అమూల్యమైన సౌందర్యమును లక్సు టాయిలెట్ సబ్బుతో రక్షించుకొందురు. ఈ సులభమైన సాధనను మీరు మీయింటిలోనే చేయవచ్చును. దీనిని 30 దినములు ప్రయత్నించి చూడుడు. పరిశుభ్రము చేయునట్టియు ఉత్తేజము కలిగించునట్టిదు దీనియొక్క గుణమునకు మీరెంతో ఆనందము పొందెదరు.

LTS. 137-710-40 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

సెంట్రల్ పాలిటెక్నిక్ ఆంధ్ర విద్యార్థి సంఘం

శ్రీ బి. ఎస్. మూర్తి ప్రారంభోపన్యాసం

చెన్నపురి, అక్టోబరు 30: మద్రాసు సెంట్రల్ పాలిటెక్నిక్ ఆంధ్ర విద్యార్థి సంఘపు ప్రారంభోత్సవం నిన్న సాయంత్రం మద్రాసు ప్రభుత్వపు కార్మిక పారిశ్రామికశాఖా వార్ల మెంటరీ కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తిగారిచేత జరుపబడినది. నవోదయ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ యస్. వి. నాగేశ్వరరావుగారు స్వాగతమిచ్చారు. శ్రీ బి. యస్. మూర్తిగారు ఉపన్యసిస్తూ "పూర్వకాలంలో వివిధశాఖల్లోనూ ఆంధ్రులు ఎంతటిమహోన్నతదశను వహించారో వివరంగా వర్ణించారు. ఆంధ్రులు ఏ రాష్ట్రానికి వలసవెళ్లినా స్వపరభేదం లేకుండా ఆయా రాష్ట్రవాసుల్తో కలసి మెలసి ప్రవర్తించారనీ తిరిగి ఆంధ్రజాతి అలాంటి మహోన్నతస్థితిని అందుకోబోతున్నదనీ, రాష్ట్రము వెంటనే సిద్ధించకపోయినా త్రావనిరుత్సాహపడనక్కరలేదనీ శారీరోత్సాహంలోనూ ఆంధ్రు లేమాత్రం తీసిపోరని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలోనూ, దేశంలోనూ జరుగుతూవున్న ఆశ్చర్యకరమైన పరివర్తనలను సూచించి విద్యార్థులు తమ జీవితాలను తమ దృష్టిధాలను కాలానుకూలంగా సంస్కరించుకొని పాశ్చాత్య వ్యామోహానికి బలికాకుండా స్వావలంబనంమీద ఆధారపడవలసిందిసే" హెచ్చరించారు. భారతదేశంలో నూటికి తొంభైమంది గ్రామాల్లో నివసించే ప్రజలే గాబట్టి యువజనులు గ్రామోద్ధరణమీద దృష్టిని కేంద్రీకరించవలసిందని కోరారు.

అధ్యక్షులు శ్రీ వెంకటశేషయ్యగారు మాటాడుతూ పూర్వమొకప్పుడు ఆంధ్రులు మహోన్నతదశ నొందినమాట సర్వవిదితమేయైనప్పటికీ దానిని స్మరించుకొని మురియటంవల్ల విశేషప్రయోజనం లేదనీ, ఏరంగంలో చూచినా ఆంధ్రులయొక్క వర్తమానస్థితి చెప్పుకోదగినదిగా లేదనీ, ఉత్సాహవంతులకుతోడు ఆంధ్రుడు కార్యశూరుడుకూడా అగుటం చాలా అవసరమని హెచ్చరించారు. ఆంధ్రదేశంలోనూ పదకొండుమంది నిజాంరాష్ట్రంలోని తెలంగాణాకలసి మొత్తం విశాలాంధ్రభూమి యావత్తూ లక్షపదకొండువేల చదరపుమైళ్లు కలిగివున్నప్పటికీ జనాభాలో భారతదేశం మొత్తంలో ఆంధ్రుడు 3-వ స్థానం ఆక్రమించివున్నప్పటికీ నదులూ, అరణ్యములూ సమస్తమైన ఖనిజసంపత్తికీ ఆంధ్రదేశం ప్రఖ్యాతి చెందినప్పటికీ ఇంతవరకూ శాస్త్రీయమైన ఆధునిక పద్ధతులద్వారా ప్రజాక్షేమమునకుగాను వీటిని వినియోగించుకొనే శక్తిగానీ యుక్తిగానీ ఆంధ్రులలో లోపించివుండటం విచారహేతువన్నారు. ఉదాహరణకు ఆంధ్రదేశంలో ఉత్పత్తిఅయ్యే ప్రత్తి, పుగాకు, పేరు శనగ మొదలైనవస్తువులు విదేశీయుల చేత యేరధంగా గొల్లగొట్టబడుతున్నవో వివరించి ఆంధ్రదేశం స్వయం సమృద్ధిగా వుండాలంటేనూ యితరరాష్ట్రాలతోపాటు పురోగమించాలంటేనూ ఆంధ్రదేశపు సంపద పరుల హస్తగతం గాకుండా ఆంధ్రదేశంలోనే యంత్ర నిర్మాణం అభివృద్ధిచేసి యీ దోపిడిని అరికట్టాలని హెచ్చరించారు. పరిశ్రమలకూ యంత్రములకు సంబంధించిన వివిధ సాంకేతిక విద్యలలో ఆంధ్ర విద్యార్థులు ఎక్కువగా ఉత్తీర్ణులు కావలసిన అవసరం యెంతైనా వున్నదని చెపుతూ యీ పాలిటెక్నిక్ పాఠశాలలో మొత్తం నెయ్యిమంది విద్యార్థులున్నప్పటికీ ఆంధ్రులసంఖ్య 100 కంటే అధికంగా లేకపోవటం ఆశ్చర్యమేనని ముందుముందు యింకా ఆంధ్రవిద్యార్థుల సంఖ్య ఎక్కువ కావాలని ఆశిస్తున్నామని అన్నారు.

చిత్తూరు సోదరుల సంగీతంతోనూ, కార్యదర్శి శ్రీ ఎం. కృష్ణారావుగారి వందనములతోనూ సభ ముగిసింది.

బట్టకు సర్వాపురం తాలూకావారి అవస్థలు

డా॥ డి. వి. ఎస్. ఎస్. అప్పారావుగారు 30 వ తేదీన పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గిరిగారిని చూసి సర్వాపురం తాలూకా గ్రామప్రజలు బట్టలకు పడుతూన్న అవస్థలను వివరించారు. దీపావళికని తీటకు రెండుగజాలు అని ఏర్పరచిన బట్ట ఏ గ్రామంలోనూ సరిగా అందలేదనీ రొంగ మార్కెటులోకి పోయిందనీ, వర్తకులూ, అధికారులూ లాలోచిలియి పట్నవాసులకు, సారాయికీ దాచుకున్నారని చెప్పారు. డిసెంబరునుంచీ వచ్చే రేషన్లు గ్రామాల్లోనే గ్రామస్థులకు అందేటట్టు చూడవలసిందిగా విన్నవించారు. మంత్రిగారు సావధానంగా విని విచారించి తన కర్తవ్యం తీసుకుంటామన్నారు. తర్వాత అప్పారావుగారు అసిస్టెంట్ టెక్స్‌టైల్ కమిషనర్నుగూడా మాటాడారు.

పట్టణ వార్తలు

నవశాఖి ఘాతుక కృత్యాల నిరసన సభ

మదరాసు, అక్టోబరు 30: మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్ యా జనుగ్యమనను ఉత్తర భారతీయుల యా జనుగ్యమనను నన్నా నిన్న సాయంత్రం శ్రీకన్యాశాల మేళ్వారి వీధిలో గౌ॥ యం. తిరుమల రావుగారి అధ్యక్షతను జరిగినదానిలో నవశాఖి యింకా తదితర ప్రాంతాలలో సంభవించిన మతకలహాలు ఘాతుక చర్యలు ఖండిస్తూను, బ్రిటిష్ ప్రభుత్వ ప్రాజ్ఞహామీ యిందుకు కారణమనిన్నీ, బెంగాలు మంత్రి, గవర్నరు, కడకు వైస్రాయికి కూడా యీ విషయంలో తమ బాధ్యత లను సరిగా నెరవేర్చక పోయిన దుకు అసమ్మతి తెలుపుతూ ఘాతుకచర్యలకు గురియైనవారి యడల సానుభూతిని తెలియజేస్తూ ఇక్కడి బాధితులకు తగుసేతిని ప్రజలు ధనసహాయ్యం చేయాలనీ కోరుతూ తీర్మానంచేశారు. అధ్యక్షులవారు శ్రీ వి. గోవిందరాజాచారి, శ్రీ సీతారామనాయుడు, శ్రీమతి ఈమ్మగంటి రత్నమ్మ, శ్రీ గద్దె రంగయ్యనాయుడు మున్నగువారు మతకలహాలు జరుగుచున్న నవశాఖి యిత్యాది ప్రాంతాలలో జరిగిన ఘోరకృత్యాను తీవ్రంగా ఖండిస్తూ యిని చాలారకు పరాయివాళ్ల ప్రోత్సహింపబడినవేనని ప్రతి మనుష్యుడూ ఆత్మరక్షణ నిమిత్తం ఎట్టి చర్యనైనా తీసుకోటానికి హక్కుకలదనీ, ప్రజలు పికెటింగ్ వారై యుండేవరకు బలవంతులైన దుండగీళ్ల బాధకు ఈలాగే గురికావలసి యుండురనీ ప్రసంగించి నవశాఖి మున్నగు ప్రాంతాలలో దుర్ఘటనలకు గురియైనవారి యడల సానుభూతిని తెల్లజేశారు.

వరసుల్కం లేకుండా చేయుటకు బిల్లు

మదరాసు, అక్టోబరు 30: పెండ్లి పనుయాల్లో వరునికి యివ్వబడే సామాన్య బహుమానములు కాకుండా వరసుల్కం క్రింద పైకం తీసుకోకుండా చేయుటకు ప్రభుత్వంవారొక శాసనంచేయ నుద్దేశించి యున్నట్లు తెలుస్తుంది.

ప్లాంటర్సుల విన్నపం

మదరాసు, అక్టోబరు 30: కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు నీలగిరి యిరాకా పశ్చిమకోస్తాలోని తేయాకు రబ్బరు తోటల ప్రాంతాలను యిటీవల వెళ్లినపుడు ఆతోటల కార్మికులు తమ వేతనాలు యితర సేవాకర్మితగతులు వివరించి తమస్థితి అభివృద్ధి పరచాలని కోరుతూ ఒక విన్నపమును అందజేసినారు. ఎస్టేట్ పనివారల యూనియనుకూడా యిదే విధమైన విన్నపమును అందజేసింది. వారి కోర్కెల విషయమై తాను ఆలోచించదనని మంత్రి వారికి తెలిపారు.

వీరశైవ కాలేజీకి భవనం

ఆలిపురం జెయిలులోని కొన్ని భాగములను వీరశైవ కళాశాల నుంచటానికి యివ్వాలనికూడా వీరశైవ సంఘ ప్రతినిధులు మంత్రిగారిని కోరారు. ఆ విషయమైకూడా తాను సానుభూతితో ఆలోచిస్తానని శ్రీ భాష్యంగారు చెప్పారట.

బళ్లారి వెలెస్లీ జెయిలు సానటోరియం

మదరాసు, అక్టోబరు 30: బళ్లారి యందలి వెలెస్లీ జెయిలు సానటోరియంలో కొంతభాగాన్ని క్షయరోగుల ఆసుపత్రి నుంచుటకుగాను ప్రజారోగ్య శాఖకు యివ్వాలని కోరుతూ న్యాయశాఖా మంత్రి శ్రీ కే. భాష్యంగారికి కొందరు తెలుపుకున్నారు. ఆ విషయమును ఆలోచిస్తానని మంత్రిగారు సెలవిచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రకటన

సామర్లకోటలో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ చవ్వాకుల సూర్యారావుగారిని శ్రీ ఎ. మూటయ్యగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 1-11-1946 నుండి నియమించినాము.

* * *

భట్టిప్రోలు లో మా ఆంధ్ర దిన పత్రిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ వేముల వెంకటేశ్వర్లుగారిని శ్రీ ముద్దాల నరసింహారావుగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 1-11-1946 నుండి నియమించినాము.

మేనేజరు.

అనేకసంవత్సరాలుగా భారతనారీమణులకు విశ్వసనీయంగా సేవచేసి, లోధ్ర పూర్తిగా ఆధారపడదగిన గర్భాశయౌషధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోధ్రను వాడితే మంచి ఆరోగ్యమూ, బలమూ చేకూరుతవి.

కేసరికుటీరము, లిమిటెడ్,

మద్రాసు 14.

ఒరిస్సా, సైదాపేట డోమినయన్సు, ఆంధ్రజిల్లాలు

తమిళనాడులకు ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు,

బరంపురం, సికింద్రాబాదు—బెజవాడ—మధురై.

దోమతెరలు

శ్రేష్ఠమైన తెల్లని దోమతెరలు. నాలుగు మూలలలో బాగా మూయబడినవి. చాలకాలము మన్నును.

పొడవు. వెడల్పు. ఎత్తు. మామూలురకం. స్పెషల్ రకం.

6 అ॥	3½ అ॥	3½ అ॥	రు 7-12	రు 8-14
6 అ॥	4	4 అ॥	రు 8-14	రు 9-14
6½ అ॥	4½	4½ అ॥	రు 9-12	రు 10-12
7 అ॥	5	5 అ॥	రు 12-8	రు 14-0
7½ అ॥	6	6 అ॥	రు 16-2	రు 17-8

పాకింగు పోస్టేజి రు. 1-4. ఏ మూడు దోమతెరైన ఒకేసారి తీసికొన్నచో పోస్టేజి ఉచితము.

హోం ప్రింటింగు పాకెట్ ప్రెస్సు

పేర్లు, అడ్రెసులు, వుత్తరాలు, కరపత్రాలు, ప్రోగ్రాములు దీని సహాయంతో అచ్చు చేసుకొనవచ్చును. ప్రతి ఇంటా వుండవలెను. ఒరీజినల్ నం.11 రు 2/8/-లు; నం.12 రు 3/-లు; నం.14 రు 4/-స్పెషల్ రు 5 8/- శ్రేష్ఠమైనది రు 6/8/ లు; పాకింగు పోస్టేజి 14 అణాలు. ప్రతి ఆర్డరుతో ఒక ప్యాన్సీ బొమ్మల చేరగడియారం, ఒకరైటు, ఉచితం.

VICTORIA WATCH CO.,

(S. K) Post Box No. 12216, Calcutta (P.)

D.D.D.

కురుపులకు

ఏనుగగజ్జి మొటిమలు యెగ్జీమా సమస్త చర్మ వ్యాధులను ఈఅద్భుతమైన ద్రవౌషధముతో బాగొట్టును

కురుపులు, వ్రణములు బొబ్బలు, యెగ్జిమా, ఏనుగగజ్జి మొదలైన చర్మవ్యాధుల నాశనకు డి. డి. డి. ప్రిస్క్రిప్షన్‌తో (D. D. D. Prescription) అంతమొందించుకొనవచ్చును. అద్భుతమైన యీ మందు ద్రవము చర్మము లోపలికి చొచ్చుకొనిపోయి క్రిములను వెంటనే సంహరించి బాధను పోగొట్టును. పుండు పీరు పట్టి విషమయము కాకుండ యిది కాపాడును. డి. డి. డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) యింద్రజాలమువలె పనిచేయును. డి.డి.డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) కెమిస్టుల వద్దను షాపులలోను దొరకును. మీ మందుసీసాను యెల్లప్పుడు దగ్గర ఒకటి నుంచుకొనుడు.

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

ప్రబల నిదర్శనమే

తీవ్ర వీమా ఉన్నప్పుడు ఆలయాన్ని అప్పగించుకుంటూ, గదదినపట్టంలు మంచి పేరైన అభివృద్ధి గలిగి, హిందూదేశ మంతటా విందే ఉన్న పేరాది పాలసీ దార్లకు ఒకంగిన అభయమ యొక్క ప్రబల నిదర్శనమే అగ్రస్థానము అందుకొనిన "ఆంధ్ర". శక్యవ వీమా అర్థు. లర్థ హెచ్చు కోరితే "ఆంధ్రా"లో వీమాచేయండి.

1945 సంవత్సర వ్యాపారం 105 కంటె రిమ్యూనరేటివ్ ఖర్చు అతిస్వల్పం 7 % విడి 75 కంటె

అన్ని వీమా వ్యాపారము కూడ నిర్వహించబడును

స్థాపన తేదీ 1925

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మచిలీపట్టణం

బ్రాంచీలు, సబ్ ఆఫీసులు, ఇండియా అంతటను.

బ్రాంచి: ఆంధ్ర యిన్సూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టి వీధి, జి. టి. మదరాసు.

ఈశ్వర్స్ రత్నపురుష చూర్ణం

ఆంధ్ర దేశమందలి ప్రసిద్ధులు మరి ఆస్థానవిద్వాంసులు

ఈశ్వర వార్కు - రాజమండ్రి

బొంబాయిలోని S. I. ఏజన్సీస్ వారిచే

'రేమండ్' రేడియోలు, లౌడ్ స్పీకర్లు, స్ట్రిస్ నియోన్ సైన్సుకు

ఆంధ్ర దత్తమండలములు, ఉత్తర ఆర్కాడు జిల్లాలలో

మేము మాత్రమే సబ్ డిస్ట్రిబ్యూటర్లుగ నియమింపబడితిమని ప్రజలకు తెలియచేయుటకు సంతసించుచున్నాము.

పై పేర్కొనబడిన జిల్లాలకు స్టాకిస్టులు కావలెను.

నేషనల్ ఇంజనీరింగు కంపెనీ,

879/A, ఎస్ప్లనేడ్, మద్రాసు.

మీకు కావలసినవాటికి

ఏషియాటిక్ ట్రేడింగు కంపెనీ,

3, మాంగోలేన్ కలకత్తా వ్రాయుడు.

ఫోను నెం. CAL 2857

తయారుచేయువారు:

టార్పాలిన్సు, టెంట్లు, చేతిసంచులు, డిస్పాచ్ బ్యాగులు, సామానుసంచులు, వాన కోట్లు, టోపీలు, హుడ్సు, బడిసంచులు, అన్నిరకాల వేసవికాలపు దుస్తులూ — చలికాలపు దుస్తులు.

చేనేత గుడ్డల డీలర్లు:

పరుపు గలీబులు, దుప్పట్లు, తెరగుడ్డలు, కుషన్ కవర్లు - వగైరా.

మాన్యు ఫాక్చరర్సు:

గడియలూ, సురసీలలూ, యినుప కొక్కాలూ, నాగవాసాలూ, గొళ్లెములూ, ఇత్తడి పిన్నులూ, కౌలింగ్ బెల్సు, స్ప్రింగ్ గడియలూ, స్వింగ్ డోర్ హాండిల్సు, ఎలెక్ట్రిక్ లాంపు హోల్డర్లు, డ్రాయరు, అల్మారా తాళాలు వగైరా.

Wonderful Remedy "Leucorrheoa Cure" for Leucorrhoea

అద్భుత "కుసుమరోగనివారిణి"

స్త్రీలకు సంభవించు అన్నివిధములైన ప్రదరరోగములకు, ఇనగా తెలుపు, ఎరుపు, కుసుమవ్యాధులకు గ్యారంటీ చికిత్స అని 10 సం॥ అనుభవముచేత చెప్ప గలుగుచున్నాము. అనేకమంది దీర్ఘరోగులకు ఉపయోగించి గణము కనుగొనబడినది. మూలికలచే తయారైన ఆయుర్వేద ఔషధము.

90 మాత్రల డబ్బీ 2—8—0. పాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేదవైద్యనిలయం,

P. O. ఎలకుర్రు కృష్ణాజిల్లా.

అన్ని పట్టణములలోను స్టాకిస్టులు కావలెను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.